# భావవీణ ప్రత్యేక సంచిక

## టి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కందుకూరు ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా

&

## కె.ఆర్.కె. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అద్దంకి, బాపట్ల జిల్లా

అంతర్జాతీయ సదస్సు

# తెలుగు సాహిత్యం – విభిన్న ప్రక్రియలు, ధోరణులు

తేదీలు 24, 25 ఆగష్టు 2022

International Journal of Telugu Literary, Culture and Language Studies
Vol. 19-Issue-08 SPL.Edition-Monthly-August, 2022-ISSN No.2456-4702

నిర్వహణ :

ఇరు కళాశాలల తెలుగు శాఖలు

# CONTENTS (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | “ఆధునిక తెలుగు కవిత్వ వికాసం - ధోరణులు” | రాధిక మంగిపూడి | 18 |
| 2. | “పౌరాణిక, చారిత్రక నాటకాలు - చలం విలక్షణ దృష్టికోణం” | డా॥ ఇరపని మాధవి | 21 |
| 3. | “తెలుగు సాహిత్యం - విభిన్న ప్రక్రియలు” | డా॥ రేవూరు అనంత పద్మనాభరావు | 31 |
| 4. | చిత్తూరు కథా సాహిత్యం | ఆచార్య ఎం.రామనాథం నాయుడు | 34 |
| 5. | మాండలిక కథా సాహిత్యం | డా॥ కొమ్మనబోయిన సుజాత | 39 |
| 6. | రంగనాయకమ్మ నవలల్లో స్త్రీ పాత్రలు | డా॥ చిలకా అనిత | 43 |
| 7. | “సినిమాలు, సీరియళ్ళలో బాలల సమస్యల చిత్రణ” | షేక్ షానాజ్ బేగం | 50 |
| 8. | స్త్రీవాదం | డా॥ గుంటుపల్లి గౌరి | 56 |
| 9. | ఆముక్తమాల్యద-వర్ణనా వైశిష్ట్యం | డా. నల్లపనేని విజయలక్ష్మి | 61 |
| 10. | ఆనందమే అందం - హాస్యం | పరుచూరి విజయలక్ష్మి | 66 |
| 11. | అన్నమాచార్య సంకీర్తనల్లో మానవహక్కుల పరిశీలన | డా॥ డి. ధాత్రికుమారి | 70 |
| 12. | అస్తిత్వవాద నవలలు - అధీరనాయకులు | డా.టి. జాన్‌కిరణ్‌బాబు | 75 |
| 13. | శ్రీ గుర్రం జాషువా ఖండకావ్యాలు - భారతీయత | డా॥ పైడిపాటి ఉమానాథ శర్మ | 80 |
| 14. | ఆధునిక కవిత్వం - వివిధ ఉద్యమాలు | డా. బి. సరస్వతి | 86 |
| 15. | అజంతా ‘స్వప్నలిపి’ - సహస్రముఖీనత | డా॥ పి. విజయకుమార్ | 90 |
| 16. | దళితవాద సాహిత్యధోరణులు-పరిశీలన | డా॥ టి. వెంకటస్వామి | 98 |
| 17. | ధిక్కార స్వరం ‘దిగంబర కవిత్వం’ | భమిడిపాటి గౌరీ శంకర్ | 104 |
| 18. | తెలుగు సాహిత్య ప్రస్థానం నన్నయ నుండి నేటివరకు | డా॥ కపిల భారతి | 108 |
| 19. | ఇతి బాధల్లో కలసి నడిచే స్నేహం | డా. మెండా దేవానంద్ కుమార్ | 110 |
| 20. | రాట్కవి బ్రహ్మపత్రము - విభిన్నధోరణి | డా॥ సి. నర్సింహులు | 114 |
| 21. | సీమ కథలు - విద్యావిధానం | కె. గీత | 118 |
| 22. | ప్రాచీన సాహిత్యం చదవాలా? ఎందుకు? | డా॥ పి.ఎ. సత్యనారాయణ | 123 |
| 23. | ‘వందేళ్ల కథకు వందనాలు’ కథలు - శిల్ప వైవిధ్యం | మళ్ళా పెంచల ప్రసాద్ | 126 |
| 24. | దక్షిణాంధ్ర యుగంలోని వర్ణ వ్యవస్థ | వై. శివకుమార్ | 131 |
| 25. | శ్రీకాళహస్తి మాహాత్మ్యం - పాత్రల వైశిష్ట్యం | డా॥ఎం.లక్ష్మయ్య | 134 |
| 26. | ధూర్జటి మాధురీ మహిమ - శ్రీకాళహస్తీశ్వర శతకం | డా॥ అడపా కేదారి | 138 |
| 27. | తెలుగువీరుల శౌర్యపరాక్రమాలకు ప్రతీక ‘ఓరుగల్లు-వీరగల్లు’ | తంగి ఓగేశ్వరరావు | 143 |
| 28. | “బోయి భీమన్న రాభీలు - పరిశీలన” | రుద్రపాక జితేంద్రకుమార్ | 150 |
| 29. | తెరచాటు - సాంఘిక నాటకం | డా. జూరెడ్డి నిర్మల | 153 |
| 30. | సమసమాజ స్థాపనకు ఆలంబన అభ్యుదయ కవిత్వం | దేవరపల్లి రామయ్య | 157 |

# శ్రీకాళహస్తి మాహాత్మ్యం - పాత్రల వైశిష్ట్యం

**డా॥ఎం.లక్ష్మయ్య**, తెలుగు అధ్యాపకులు, సి.ఎస్.ఎస్.ఆర్ & ఎస్.ఆర్.ఆర్.ఎం. డిగ్రీ & పి.జి కళాశాల, కమలాపురం, కడప జిల్లా. సెల్: 9492495437

ధూర్జటి సింగము, నారాయణ దంపతులకు చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తిలో జన్మించినట్లు తెలుస్తుంది. ఇతడు 1480 నుండి 1545 వరకు జీవించి ఉండవచ్చునని కొందరి అభిప్రాయం. ధూర్జటి పుట్టుకతో వైష్ణవుడు. తర్వాత కాలంలో గొప్ప శైవ భక్తుడైనాడని ఈ రచన ద్వారా వెల్లడౌతుంది. శ్రీకృష్ణ దేవరాయల దగ్గర ఉన్న అష్టదిగ్గజ కవులలో ధూర్జటి ఒకడు. ఆయన రాసిన శ్రీకాళహస్తీశ్వర శతకం, శ్రీకాళహస్తి మాహాత్మ్యం ప్రధాన కావ్యాలుగా వెలిశాయి. శ్రీకాళహస్తి మాహాత్మ్యంలోని పాత్రల వైశిష్ట్యతను తెలియజేయడమే ఆ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

భారతదేశంలోని పంచభూత లింగాలలో ఒకటిగా ప్రసిద్ధి పొందిన, వాయులింగం రూపంలో వెలసిన పరమేశ్వరుని క్షేత్రం శ్రీకాళహస్తి. దీనిని దక్షిణ కైలాసంగా కూడా పిలుస్తారు. శ్రీకాళహస్తికి దగ్గరలోనే యాదవ రాజైన వీరనరసింహరాయల రాజధాని నారాయణవరం ఉంది. రాజు గొప్ప శివభక్తుడు. అతని భక్తిని పరీక్షించడానికి శివుడు జంగమ రూపంలో ఆ నగరానికి వస్తాడు. రాజు సంస్థానంలో పనిచేసే ఒక శివభక్తురాలు జంగమమునికి ఎదురుపడుతుంది. ఆమేకు అతనిపై భక్తిభావం ఏర్పడి తన ఇంటికి రమ్మని ఆహ్వానిస్తుంది. రతిక్రీడకు సమ్మతిస్తే వస్తానని మాయాజంగముడైన శివుడు చెబుతాడు. అప్పుడు ఆమే సమ్మతిస్తుంది. శివుడామె ఇంటికి వెళ్ళి పూజలు స్వీకరించి, విలాసమైన క్రీడలతో ఆనందాన్ని పొందుతాడు.

శివభక్తురాలు రాజుకు భోజనాన్ని ఏర్పాటు చేయడం సంస్థానంలో ఆమె పని. జంగమముని పూజలోపడి తన రాజ ధర్మాన్ని మరచిపోయింది. భోజన సమయానికి రాజుకు భోజనం వడ్డించడానికి ఆ దాసి రాలేదు. రాజుకు కోపం వచ్చింది. ఆమె కోసం భటులను పంపుతాడు. వారామెను రాజు దగ్గరకు తీసుకొస్తారు. అప్పుడు యాదవ రాజు అమెకు గుండు చేయిస్తాడు. ఆమె బాధతో ఇంటికి వెళ్తుంది. తనకు జరిగిన పరభవాన్ని తన ఇంటిలో ఉన్న శివభక్తునికి తెలియజేస్తుంది. అతని అనుగ్రహంతో ఆమెకు మరళా జుట్టు వస్తుంది. మరుసటి రోజు ఆమె రాజాస్థానంకు వెళ్ళి రాజుకు నమస్కరిస్తుంది. రాజు ఆశ్చర్యపోతాడు. నిన్న గుండు గీయించాను కదా? ఈ రోజు అప్పుడే జుట్టు ఎలా వచ్చింది. మంగళివాడు ఏమైనా మోసం చేశాడా అని ప్రశ్నిస్తాడు. అప్పుడు ఆమె తన ఇంటికొక గొప్ప శివభక్తుడు వచ్చాడని అతని అనుగ్రహంతో తన శిరోజాలు యధాతథంగా వచ్చాయని చెబుతుంది. ఆ మాటను విన్న రాజు తన మంత్రి పరివారంతో ఆమె ఇంటికి వెళుతాడు. జంగమమునిని చూసి నమస్కరిస్తాడు. స్వామి మీరెక్కడి నుండి వచ్చారు. ఈమెపై ఎందుకు మీరు ఇంత ప్రమానురాగాలు చూపించారు. తాను మీకు చేయవలసిన సేవ ఏదైనా ఉందా? అని రాజు ఆ మునిని అడుగుతాడు. అప్పుడు మాయా జంగముడు శ్రీకాళహస్తి గొప్ప క్షేత్రమని కొందరు ఋషులు చెప్పగా దానిని చూడటానికి వచ్చానని, అక్కడ దేవాలయం కానరాలేదు.

నీవు గొప్ప శివభక్తుడవు శ్రీకాళహస్తీశ్వరునికి ఈ క్షేత్రాన ఆలయాన్ని నిర్మించడమే నీ పనని చెబుతాడు. యాదవరాజు స్వామి మీ కోరికను తప్పకుండా నెరవేరుస్తాను. ఈ క్షేత్రమహిమను తెలియజేయమని ప్రార్థిస్తాడు.

వసిష్ఠుడు ఈ వనంలో మహేశ్వరుని గురించి తపస్సు చేస్తాడు. దేవదేవుడామునికి ప్రత్యక్షమై వరమును కోరుకోమని చెబుతాడు. తనకు బ్రహ్మ విద్యను ప్రసాదించమని, ఈ స్థలంలో ప్రజలు నిన్ను కొన్ని యుగాలుగా పూజించేటట్లు

అనుగ్రహించమని కోరుతాడు. పరమేశ్వరుడట్లే అనుగ్రహిస్తాడు. అతని కోరిక ప్రకారం శివుడు అక్కడే నివసించసాగాడు. పరమేశ్వరుడు ఇక్కడే ఉండడం వల్ల పార్వతీ దేవి కైలాసం వదిలి పరమశివుని దగ్గరకు వస్తుంది. అక్కడనే జ్ఞానప్రసూనాంబగా ప్రసిద్ధిపొందుతుంది. శివపార్వతులిద్దరూ అక్కడే ఉండటం వల్ల ఆ ప్రాంతం దక్షిణ కైలాసంగా ప్రసిద్ధి పొందిందని చెప్పవచ్చు.

కృతయుగంలో శ్రీ అనే సాలెపురుగు తన పూర్వజన్మ సుకృతం వల్ల శివునిపై భక్తిని పెంచుకుంది. స్వామిని పూజ చేయడానికి సామర్థ్యములేని కీటకము కాబట్టి తన నుండి వెలువడే తంతువులతో శివుని దేవాలయ గోపురాలను నిర్మించేది. అదే ఆ దేవదేవుని సేవ అని తృప్తిపొందుతోంది. గాలికి తెగిన తంతువులకు పదేపదే అల్లుతూ ఉంది. దాని భక్తిని పరీక్షించడానికి పరమశివుడు దీపంతో దాని తంతువులను కాల్చివేస్తాడు. ఎంతో కాలంగా నిర్మిస్తున్న గుడి,గోపురాలు కాలిపోవడంతో బాధతో సాలెపురుగు ఆ మంటలోకి దూకుతుంది. దాని భక్తికి, ధైర్యసాహసాలకు మెచ్చి శివుడు ప్రత్యక్షమై దానికి కైవల్యాన్ని పొందేటట్లు వరాన్ని ప్రసాదిస్తాడు.

త్రేతాయుగం చివరలో కాళమనే ఒక సర్పం పాతాళ లోకం నుండి ప్రతిరోజు ఒక మాణిక్యమును తెచ్చి అక్కడి శంకరునికి సమర్పించేది. అంతలో ద్వాపర యుగం ప్రారంభమవుతుంది. పూర్వ జన్మ కర్మ ఫలం వల్ల హస్తి అనే ఏనుగు అక్కడికి వచ్చి సువర్ణముఖి నదిలో స్నానం చేసి తొండముతో నీటిని తెచ్చి శ్రీకాళహస్తీశ్వరునికి అభిషేకం చేసి అక్కడ ఉన్న మణులను తీసేసి పువ్వులతో పూజ చేసేది. ఉదయం సర్పం వచ్చేటప్పటికి మణి కిందపడి ఉంటుంది. దాని స్థానంలో పువ్వులు ఉండటం చూసి కోపంతో వాటిని తీసేసి మణులతో శివున్ని పూజించి వెళ్ళిపోయేది. పాము వెళ్ళిన తర్వాత ఏనుగు వచ్చి పూలు కిందపడి ఉండటం చూసి రాళ్ళతో దేవుని పూజించటమా? ఎంత పాపం అని పరితపించి, ఆ మణులను తోసేసి పూలతో లింగార్చన చేసి వెళ్ళిపోతుంది.తర్వాత సర్పము చూసి పూలను తొలగించి మణులతో పూజించి వెళ్ళిపోయింది. శివరాత్రి రోజున ఏనుగు రాత్రంతా జాగారణ చేసి మరుసటి రోజు తెల్లవారుజామునే శివార్చన చేసింది. ఎవరో తాను చేసిన పూజను తొలగించి మణులతో పూజించి పోతున్నారు. కాబట్టి ఆ విరోధి ఎవరో చూడాలని అక్కడే ఉంటుంది. కొద్ది సేపటికి సర్పము అక్కడకు వచ్చి పూలను తొలగిస్తుండగా గజము దానిని తొక్కడానికి ప్రయత్నిస్తుంది.పాము ఏనుగు పైకి దూకి దాని నాసారంధ్రం ద్వారా కుంబస్థలంలోకి చొచ్చుకుపోతుంది. దాని బాధను భరించలేని ఏనుగు పక్కనే ఉన్న కొండను ఢీకొంటుంది. దాని కుంబస్థలం పగిలిపోతుంది. పాము కూడా చనిపోతుంది. తర్వాత అవి రెండు మానవ రూపము దరిస్తాయి. అప్పుడు శివుడు ప్రత్యక్షమై వాటిని అనుగ్రహించి, శాశ్వతంగా సుఖంగా ఉండేటట్లు వరం ఇస్తాడు.

మాయా జంగముడు తర్వాత ఆటవికుడైన తిన్నని గురించి తెల్పుతాడు. తిన్నడు పొత్తపి నాడులోని ఉడుమూరు గ్రామంలో నాథనాథుడు, తందె లకు జన్మిస్తాడు. ఒక రోజు తిన్నడు తన సహచరులతో వేటకు వెళ్తాడు. బాగా అలసిపోయి ఒక వకుళ వృక్షపు నీడలో నిద్రిస్తాడు. అప్పుడు అతనికి స్వప్నంలో పరమేశ్వరుడు కనిపించి సువర్ణముఖీ నదీ తీరాన ఒక వటవృక్షం ఉంది. ఆ వృక్షంలో పార్వతి పతి ఉన్నాడు అతనిని సేవించమంటాడు.

వెంటనే తిన్నడు అదిరిపడి లేచి నలువైపులా చూస్తాడు. ఎవ్వరూ కనిపించరు. అప్పుడొక పంది అతని దగ్గరగా వెలుతుంది.

తిన్నడు దానిని తరుముతూ వెలుతాడు. అది సువర్ణముఖీనదీ తీరాన వటవృక్షం మూలము చేరి మాయమవుతుంది. తిన్నడు ఆ చెట్టు మూలం దగ్గరకు వెళ్ళి చూస్తాడు. అక్కడ ఒక శివ లింగం కన్పిస్తుంది.ఆ దేవుని దయనీయ స్థితికి పరితపించి ఈ స్థలం విడిడి తన ఊరికి

వస్తే అక్కడ అన్ని సౌకర్యాలు కల్పిస్తానని చెబుతాడు. కానీ ఆ శివలింగం కొంచమైనను కదలదు. " నీవు రాకపోతే తాను ఇక్కడే ఉంటాననీ చెబుతాడు. మిత్రులు ఇంటికి పోదాం రమ్మని తిన్నన్ని పిలుస్తారు. కానీ అతడు శివలింగం వస్తే నేను వస్తానంటాడు. శివలింగం కదలకపోవడంతో అతడు అక్కడే ఉంటాడు. శివునిపై భక్తితో తిన్నడు ఒక పందిని చంపి దానిని ముక్కలుగా చేసి స్వామికి సమర్పించి దానిని తినాలని ప్రార్థిస్తాడు. దానిని తినకపోతే తన ప్రాణాలను తీసుకుంటాననీ కోరుతాడు. తిన్నని భక్తికి మెచ్చి పరమేశ్వరుడు అక్కడి ఆహారాన్ని ఆరగిస్తాడు. ఈ విధంగా ప్రతి రోజు శివలింగంను ఆరాదిస్తుంటాడు.

ఒక రోజు తిన్నడు పెట్టిన మాంసాన్ని శివుడు తినలేదు. ప్రతిరోజు తన నివేదనను స్వీకరించే ఇలవేల్పు ఎందుకు తినలేదో కారణమేమని పరిశీలించి చూస్తాడు. శివుని కంటినుండి నీరు కారుతుంటుంది. దానిని గమనించిన తిన్నడు అన్ని రకాల చికిత్సలను చేస్తాడు. కాని కంటినుండి అలాగే నీరి కారుతోంది. చివరకు తన కన్ను తీసి శివుని కన్ను స్థానంలో అతికిస్తాడు. అది మునిపటి కంటే ఎక్కువగా ప్రకాశిస్తుంది. కాని రెండవ కన్ను నుండి రక్తం కారుతోంది. దానిని గమనించిన తిన్నడు. తన రెండవ కన్నును కూడా తీసి శివలింగానికి అతికిస్తాడు. ఈవిధంగా రెండుకన్నులను శివునికి ఇవ్వడం వలన అతనిని కన్నప్ప అని ప్రజలు పిలిచేవారు.

తర్వాత జంగమమూర్తి నత్కీరుని వృత్తాంతాన్ని చెబుతాడు. పాండ్యరాజు మదురానగరాన్ని రాజధానిగా చేసుకుని పరిపాలించేవాడు. అతడు కవితా ప్రియుడు. అతని ఆస్థానంలో నత్కీరుడు కవిగా ఉంటాడు. ఒకసారి ఆ ప్రాంతంలో పెద్ద కరువు సంభవిస్తుంది. ఊరిలో ఉన్న ఒక శివ బ్రాహ్మనుడు ఊరు వదిలిపోవడానికి సిద్దపడుతాడు. అతని పై ప్రేమతో పరమేశ్వరుడు శృంగార రసంతో కూడిన ఒక పద్యాన్ని రాసి దానిని రాజు సభలో చదవమంటాడు. ఆ శివ భక్తుడు రాజు సభలో చదువుతాడు. ఆ పద్యంలో వర్ణన లేదని నత్కీరుడు ఆక్షేపిస్తాడు. ఇది పరమేశ్వరుడు రాసిన పద్యం ఇందులో తప్పులకు కారకుడు ఆయనే. అని విచారంతో శివుని దగ్గరకు వచ్చి తనకు జరిగిన అవమానాన్ని తెలియజేస్తాడు. తన పద్యం తప్పని చెప్పిన నత్కీరునిపై కోపంతో శివుడు పాండ్యరాజు సభకు వెళ్ళి తాను చెప్పిన దానికే తప్పంటావా అని నత్కీరున్ని కుష్ఠివ్యాది పీడితుడగునట్లు శపిస్తాడు.

నత్కీరుడు తన తప్పు తెలుసుకుని పశ్చాత్తాప్తుడై శివుని కాళ్ళపై పడి తనకు శాపం నుండి బయటపడే మార్గాన్ని తెల్పమని వేడుకుంటాడు. అప్పుడు పరమేశ్వరుడు శాంతించి కైలాసాన్ని దర్శించిన తర్వాత శాపవిముక్తి కల్గుతుందని చెబుతాడు. శాపవిముక్తుడు కావడానికి కైలాసానికి ప్రయానం ప్రారంబిస్తాడు. మార్గం మద్యలో అనేక పుణ్యక్షేత్రాలను దర్శిస్తాడు. కాశీలో విశ్వనాథున్ని, విశాలాక్షీదేవిని, కాలభైరవున్ని,విఘ్నేశ్వరుల ఆలయాలను కూడా సందర్శించి వారి అనుగ్రహాన్ని పొందుతాడు. ఎక్కువ దూరం ప్రయానించడం వల్ల కాళ్ళలో శక్తి తగ్గిపోయింది. అక్కడే ఒక సరోవరం దగ్గర పెద్ద మర్రి చెట్టు ఉంటుంది. దాని నీడలో కొద్ది సేపు విశ్రాంతి తీసుకుంటాడు. ఆ చెట్టు నుండి రాలిన ఆకులు నేలపై పడినవి పక్షులుగాను, నీటిలో పడినవి చేపలుగాను మారుతున్నాయి. ఆ వింతను చూసిన నత్కీరుడు ఆశ్చర్యపోతాడు. అంతలోనే ఒక భూతం వచ్చి నత్కీరున్ని పట్టుకుని తన గుహలోనికి ఈడ్చుకెలుతుంది. గుహలోకేసి ద్వారం దగ్గర పెద్ద బండ రాయిని అడ్డంగా పెట్టి బయటకు వస్తుంది.

గుహలో అప్పటికే కొందరు జనులు ఉంటారు. తిన్నడు భూతం గురించి వారిని అడుగుతాడు. వారు తొంభై తొమ్మిది మందని నీతో వందమంది అయ్యామని, వందమంది అయ్యాక వందమందిని ఒకే సారి ఆహారంగా స్వీకరిస్తుందని చెబుతారు. అప్పుడు నత్కీరుడు సుబ్రహ్మణ్య స్వామిని

ప్రార్థిస్తాడు. ఆ దేవుడు ప్రత్యక్షమై భూతాన్ని చంపి, గుహద్వారానికి అడ్డంగా ఉన్న రాయిని తొలగిస్తాడు. ఇక్కడకు రావడానికి కారణం ఏమని స్వామి నత్కీరున్ని అడుగుతాడు. అప్పుడు నత్కీరుడు తన వృత్తాంతాన్ని తెల్పి, తాను కైలాసానికి వెళ్లడానికి సాధ్యం కాలేదని, నీవే రక్షించాలని ప్రార్థిస్తాడు. పరమేశ్వరుడు కైలాసగిరి అన్నాడు గాని ఉత్తర కైలాసగిరి అని చెప్పలేదుకదా! కాబట్టి నీవు పక్కనే ఉన్న నదిలో స్నానం చేసి దక్షిణ కైలాసగిరిని దర్శిస్తే కుష్ఠరోగం పోతుందని తెలియజేస్తాడు. వేంటనే నత్కీరుడు సువర్ణముఖీ నదిలో స్నానమాచరించి దక్షిణ కైలాసగిరిలో వెలసిన శ్రీ కాళహస్తీశ్వరున్ని దర్శిస్తాడు. తర్వాత అతని కుష్ఠరోగం మాయమౌతుంది. అప్పుడు నత్కీరుడు వంద పద్యాలతో శ్రీకాళహస్తీశ్వరున్ని అనేక విధాలుగా స్తుతిస్తాడు.

శివుడు ప్రత్యక్షమై వరం కోరుకోమంటాడు. తనకు సంసార దు:ఖము లేకుండా చేయాలని ప్రార్థిస్తాడు. పరమేశ్వరుడు అతని కోరకను నెరవేరుస్తాడు.

ఈ విధంగా మాయాజంగమ మూర్తి యాదవరాజు వీర నరసింహమేదనీశ్వరునికి శ్రీకాళహస్తి మాహాత్మ్యమును తెలియజేస్తాడు. ఆ దేవునికి ఆలయాన్ని నిర్మించమని మరొకసారి హెచ్చరించి అంతరార్థమౌతాడు. ఇంతవరకు తనకీ విషయాలు చెప్పినది సాక్షాత్తు ఆ పరమేశ్వరుడే అని యాదవరాజు తెలుసుకుంటాడు. తనకు జన్మ సార్థకమైందని ఆనందిస్తాడు. తన సహ ధర్మచారిణితో కలసి వెంటనే శ్రీకాళహస్తికి వెళ్ళి, సువర్ణ ముఖీ నదిలో స్నానం చేసి శ్రీకాళహస్తీశ్వరున్ని పూజిస్తాడు. తర్వాత ఆ దేవునికి ఆలయాన్ని నిర్మిస్తాడు. ఈ విధంగా ప్రతి పాత్ర భక్తితో ముక్తిని పొందాయని భావించవచ్చు

**ఆధారగ్రంథాలు:**

1. శ్రీకాళహస్తి మాహాత్మ్యం – ధూర్జటి
2. శ్రీకాళహస్తి మాహాత్మ్యం – విద్వాన్ ఎస్. అశ్వత్థప్ప
3. శ్రీకాళహస్తి మాహాత్మ్యం (వచనానువాదం) – డా. జక్కంపూడి మునిరత్నం
4. శ్రీకాళహస్తి మాహాత్మ్యం – శ్రీ బులుసు వేంకట రమణయ్య